# ఐటీ రిటర్న్స్.. ఈ 5 యాప్స్‌తో ఈజీ!




**న్యూఢిల్లీ :** కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైంది. పన్ను చెల్లింపుదారులు ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్‌లు (ఐటీఆర్) దాఖలు చేయాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే కొత్త ఐటీఆర్ ఫామ్స్‌ను నోటిఫై చేసింది. చాలా మంది ఉద్యోగులకు రిటర్నుల దాఖలు ప్రక్రియ గురించి పెద్ద తెలిసి ఉండదు. అందుకే వీళ్లు సాధారణంగా చార్టెర్డ్ అకౌంటెంట్ల (సీఏ) సాయం తీసుకుంటారు. పలు వెబ్‌సైట్లు, మొబైల్ యాప్స్ సాయంతో కూడా ఐటీఆర్ దాఖలు చేయవచ్చు. వీటి వల్ల సమయం ఆదా కావడం మాత్రమే కాదు.. సులభంగా రిటర్నులను దాఖలు చేసేయవచ్చు. ఐటీఆర్ ఫైలింగ్‌కు ఉపయోగపడే ఐదు యాప్స్ ఏంటివో చూద్దాం..

**1,ఆల్ ఇండియా ఐటీఆర్ :** ఈ యాప్ ద్వారా కాగితంతో అవసరం లేకుండానే ఐటీఆర్ ప్రక్రియ పూర్తవుతుంది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ ప్లాట్‌ఫామ్స్‌పై ఈ యాప్‌ను ఉపయోగించొచ్చు. యూజర్లు ఫామ్-16, ఇతర డాక్యుమెంట్లను పీడీఎఫ్ ఫైల్ లేదా ఇమేజ్‌ను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. యాప్ తనపని తాను చేసుకొని వెళ్తుంది. అదే ఆటోమేటిక్‌గా ఐటీఆర్ దాఖలు చేస్తుంది. ఒవేవేళ యాప్ పనిచేయకపోతే.. ట్యాక్స్ నిపుణులు మీ ఐటీఆర్ ప్రక్రియను పూర్తి చేస్తారు.

**2,క్లియర్ ట్యాక్స్ :** పన్ను చెల్లింపుదారుడు ఐటీఆర్ దాఖలు చేసేందుకు ఈ యాప్ ద్వారా ఫామ్ 26ఏఎస్, ఫామ్ 16లను అప్‌లోడ్ చేసే సౌకర్యం అందుబాటులో ఉంది. ట్యాక్స్‌పేయర్లు ఆఫ్‌లైన్‌లో కూడా పన్ను వివరాలను ఎంటర్ చేయవచ్చు. యూజర్ మళ్లీ ఆన్‌లైన్‌లోకి వచ్చినప్పుడు ఈ వివరాలు క్లియర్ ట్యాక్స్ సర్వర్‌కి వెళ్తాయి. యూజర్లు ఈ యాప్ సాయంతో ఐటీఆర్ దాఖలు చేయవచ్చు. ఇన్‌కమ్ ట్యాక్ రిఫండ్ స్టేటస్ తెలుసుకోవచ్చు. ఆదాయపు పన్ను ఎంత చెల్లించాలో లెక్కించుకోవచ్చు. హెచ్‌ఆర్‌ఏ బెనిఫిట్స్ క్లెయిమ్ చేసుకోవడానికి రెంట్ రశీదును జనరేట్ చేసుకోవచ్చు.

**3,హెచ్‌అండ్‌ఆర్ బ్లాక్ :** ఈ యాప్ కూడా రిటర్నులు దాఖలు చేసేందుకు సహాయ పడుతుంది. అలాగే ఫైలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదరైతే.. ట్యాక్స్ నిపుణులను కూడా అందిస్తుంది. యాప్ ద్వారా ట్యాక్స్ డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయవచ్చు. రిటర్నులను చూసుకోవచ్చు. ఇ-ఫైల్ స్టేటస్ చూడొచ్చు.

**4,ట్యాక్స్ స్మైల్ :** పన్ను సంబంధింత వివరాలను తెలియజేస్తుంది. ఐటీఆర్ దాఖలు చేసేందుకు సాయపడుతుంది. ఐటీఆర్ ఫైలింగ్ తర్వాత కూడా అవసరమైన సపోర్ట్ అందిస్తుంది.

**5,ట్యాక్స్ స్పానర్ :** ఈ యాప్ సాయంతో యూజర్లు ఐటీఆర్ దాఖలు చేయాలంటే ఈమెయిల్ అడ్రస్, ఫామ్ 16 అందించాల్సి ఉంటుంది. ఫామ్ 16 లేని యూజర్లు కూడా ఐటీఆర్ ఫైల్ చేయవచ్చు. దీనికి పాన్ నెంబర్ తప్పనిసరి.

**Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org**